క్లుప్తంగా

మహిళల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు

మొగల్తూరు: మహిళల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు రూపొందించారని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది చల్లా దానయ్య నాయుడు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం మొగల్తూరు పంచాయతీలోని సాలిపేటలో నరసాపురం మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళల కోసం రూపొందించిన చట్లాలపై మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నక్కా ఆనందబాబు, కె.శిరీష, డి.చాముండేశ్వరి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

పెనుమంట్ర: అర్హత ఉన్నపేదలందరినీ గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని పెనుమంట్ర వైస్ ఎంపీపీ ఈది అనిత ప్రవీణ్ అన్నారు. బుధవారం భట్లమగుటూరు గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను అందజేశారు. సర్పంచ్ బయ్యే సుగుణమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈది యాకోబు, ఉపసర్పంచ్ ఎన్.పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం

పాలకొల్లు సెంట్రల్: సేవ చేయాలనే సంకల్పం ఉంటే ఆపదలో ఉన్నవారిని ఏదో రూపంలో ఆదుకోవచ్చని టీటీడీ బోర్డు సభ్యులు మేకా శేషుబాబు అన్నారు. బుధవారం స్థానిక లజపతిరాయ్‌పేట మాంటిస్సోరి స్కూల్లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి స్కూల్ తరపున రూ. 1.50 లక్షలు నగదు చిన్నారి కుటుంబ సభ్యులకు శేషుబాబు అందజేశారు. ఈ సందర్భంగా శేషుబాబు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి జోస్లిన్‌కు చికిత్స నిమిత్తం నగదు అందజేయడం అభినందనీయమన్నారు. చిన్నారి వైద్యానికి అవసరమైతే తిరుమల తిరుపతి దేవస్థానం ఆసుపత్రి ద్వారా వైద్య సదుపాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేవీ కృష్ణవర్మ, ప్రిన్సిపాల్ పీఎస్ ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు దుర్గ, శ్రీదేవి, కళ్యాణి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన



ఆగర్తిపాలెంలో మాట్లాడుతున్న వినిస్టన్‌బాబు

పాలకొల్లు అర్బన్: అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనా విధానాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు అన్నారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహం ప్రారంభం సందర్భంగా ఎస్సీలంతా అధిక సంఖ్యలో విజయవాడ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. దళితుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన సీఎం జగన్‌కి ప్రతి దళితుడూ అండగా నిలవాలని వినిస్టన్‌బాబు కోరారు. సమావేశంలో విప్పర్తి ప్రభాకరరావు, ఎం.మైఖేల్‌రాజు, పడవల సునీల్‌బాబు, పార్శి వెంకటరత్నం, పీటర్‌సన్ చిన్ని పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

భారత రాజ్యాంగ నిర్మాతగా మహా మేతావిగా అంబేడ్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్నా) అన్నారు. ఈ నెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ప్రారంభోత్సవం సందర్భంగా సామాజిక సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం పాలకొల్లు రూరల్ సచివాలయం వద్ద నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సచివాలయ కార్యదర్శి యాదాల జ్ఞాన పవన్, సచివాలయ ఉద్యోగులు జానకిరామ్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

నరసాపురం: సంక్రాంతి పురస్కరించుకుని కోడిపందేలు, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నరసాపురం తహసీల్దార్ ఎండీ ఫాజిల్ హెచ్చరించారు. బుధవారం తహసీల్దార్ తన కార్యాలయంలో కోడిపందేలు నిర్వహణ అరికట్టే చర్యల్లో భాగంగా పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎక్కడైనా కోడిపందేల బరులు, పేకాట బరులు ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైలు ప్రసాద్, గురవయ్య పాల్గొన్నారు.

కోడి పందేలు చూడడం కూడా నేరమే

యలమంచిలి: కోడి పందేలు వేయడమే కాదు, పందేలు వేసే ప్రదేశానికి వెళ్లి చూడడం కూడా నేరమేనని తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ ప్రజలను హెచ్చరించారు. కలగంపూడి గ్రామంలో ఎస్సై కాకి శివనారాయణ కలిసి బుధవారం ఆయన సంక్రాంతి పేరు చెప్పి జూదాలు వేసే ప్రదేశాలకు వెళ్లవద్దని ప్రజలకు హితవు పలికారు. ఎస్సై కాకి శివనారాయణ మాట్లాడుతూ ఒక్కసారి కోడి పందేల కేసులో అరెస్టయితే ప్రతి ఏడాది వారిపై బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.

క్రీడలతో ఉపాధి అవకాశాలు మెరుగు



పోడూరు: జిన్నూరులో బ్యాటింగ్ చేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు



యలమంచిలి: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు

యలమంచిలి: శారీరిక దారుఢ్యానికి, వివిధ ప్రాంతాల మధ్య నివసించే వారి మధ్య సఖ్యతకే కాకుండా ఉపాధి అవకాశాలు పెంచడంలోనూ క్రీడలది ప్రముఖ పాత్రని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. క్రీడా రంగంలో మన రాష్ట్ర విద్యార్థులు ముందజలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. గ్రామీణ స్థాయి నుంచే మెరికల్లాంటి క్రీడాకారులను గుర్తించడానికి ఆడుదాం ఆంధ్ర పేరిట ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు గోపి చెప్పారు. ముందుగా యలమంచిలి తాళ్లూరి నారాయణస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చివటపు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లుల బుజ్జి, ఆర్యపేట సర్పంచ్ మేడిది విజయ జ్ఞానమణి వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి), గుబ్బల వాసు, గవర సురేంద్ర, ఆకుల సూరిబాబు, కాసా రాంబాబు, కాసా పెదకాపు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: క్రీడలపై ఆసక్తి ఉన్న యువతను ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు శ్రీకారం చుట్టి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. జిన్నూరు గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీల్లో భాగంగా మండలస్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన గోపి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ఆటలపోటీల్లో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఎంపీడీఓ డి.సుహాసిని, బొండపల్లి గిరిజ, కలిదిండి గణపతిరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్యరాజు, కార్యదర్శి మీసాల దాన వెంకట నర్సింహులు, పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: చదువుతో పాటు ఆటల్లోను యువతీ యువకులు ముందుండాలని వైఎస్సార్ సీపీ నాయకులు సూచించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా బుదవారం మండలంలోని కేపీ పాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రికెట్ పోటీలను నాయకులు ప్రారింభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మొగల్తూరు, శేరేపాలెం ఉన్నత పాఠశాల ఆవరణల్లోను క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు పీడీ సుజాత తెలిపారు. కేపీ పాలెంలో నిర్వహించిన పోటీల్లో నాయకులు తిరుమాని నర్సింహమూర్తి, కార్యదర్శి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: మండలంలోని సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి పోటీలను నిర్వహించారు. స్వర్ణాంధ్ర కళాశాలలో క్రికెట్, ఎల్బీచర్ల ఉన్న పాఠశాలలో బ్యాడ్మెంటిన్, వాలీబాల్, సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, కోకో పోటీలను ప్రారంభించినట్లు ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కోఆర్డినేటర్ అడపా రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ వీకే వీరభద్రరావు, పీఈటీలు కేవీ శేఖర్, జె.ప్రసాద్, భవానీ, కె.కృష్ణ పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: పెనుమంట్ర రామయ్య అచ్చానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెగ్గిపూడి శ్రీవేణు గోపాల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణాల్లో బుధవారం ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు హోరాహోరీగా జరిగాయి. పెనుమంట్రలో ఎస్.ఇల్లిందలపర్రు మల్లిపూడి, జుత్తిగ నత్తారామేశ్వరం, మాముడూరు , పొలమూరు, పెనుమంట్ర, వెలగలవారిపాలెం టీములు మధ్య ఈ పోటీలు జరగాయి. నెగ్గిపూడిలో మార్టేరు, వెలగలేరు, నెగ్గిపూడి, సత్యవరం, కొయ్యేటిపాడు, ఆలమూరు, ఓడూరు, నెలమూరు, భట్లమగుటూరు గ్రామాల మధ్య ఈ పోటీలు జరిగాయి. పోటీలలో మండలస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు ఎంపీడీఓ పి.పద్మజ తెలిపారు. అదే విధంగా ఇదే క్రీడా ప్రాంగణాల్లో 11న కబడ్డీ, 12న ఖోఖో, 16న బ్యాడ్మింటన్, 17న క్రికెట్ పోటీలు నిర్వహించి నియోజకవర్గస్థాయిలో పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు.

పెనుగొండలో...

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొందని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. బుధవారం పెనుగొండ మండలం దేవలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, సర్పంచ్‌లు నల్లూరి సత్యనారాయణ, మాకినీడి కోట సత్యనారాయణ, జేసీఎస్ మండల కన్వీనరు సాకా సుబ్రహ్మణ్యం, కుడిపూడి సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

కొడమంచిలిలో

కొడమంచిలిలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి వాలీబాల్ పోటీలను మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ ప్రారంభించారు. వాలీబాల్ పోటీలు హోరాహరీగా సాగాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహ ప్రసాద్, ఎంఈఓ ప్రసాద్, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, పీడీలు చిరంజీవి, కోన రవి, ఇ.సత్యనారయణ రాజు, ఎస్ఎంసీ చైర్మన్ బొరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరు: కేపీ పాలెంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాయకులు



పెనుగొండ: దేవలో హోరాహోరీగా సాగుతున్న వాలీబాల్ పోటీలు



నరసాపురం రూరల్: సీతారామపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలు



పెనుగొండ: దేవలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పూతినీడి

వైఎస్సార్ బీమా పేదల పాలిట వరం

పెనుగొండ: వైఎస్సార్ బీమా పేదల పాలిట వరమని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. బుధవారం కొడమంచిలిలో మేకా శ్రీను, పలివెల లక్ష్మీల కుటుంబాలకు రూ.రెండు లక్షల వంతున బీమా చెక్కులను అందించారు. కార్యక్రమంలో భవానీ, శంకర్, జిత్తుక మురళీ కృష్ణ, మిరియాల శేషగిరి రావు పార్టీ నాయకులు పోలిశెట్టి వనమరాజు. నల్లూరి చందు, దొమ్మేటి రాంబాబు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన



కొత్తోటలో రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

మొగల్తూరు: మండలంలోని కొత్తోట–కోమటితిప్ప రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొత్తోట, కోమటితిప్ప, జిల్లేడితిప్ప, నీటితిప్ప గ్రామాలకు సంబంధించి రూ.9 కోట్లు ఆర్అండ్‌బీ నిధులు మంజూరు కావడంతో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఇటీవల భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. దీనిలో భాగంగా నాలుగు గ్రామాలను కలుపుతూ 17 కిలో మీటర్ల మేర చేపట్టిన రహదారి పనులును బుధవారం వైఎస్సార్ సీపీనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పరిశీలించారు. చీఫ్‌విప్ ప్రసాదరాజు సూచించిన ట్లుగా రహదారి పనులును ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పడవల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ అల్లూరి రంగరాజు, ఎంపీటీసీ సభ్యుడు లింగం ఏసుబాబు, నాయకులు రేవు నారాయణమూర్తి, రేవు రాంబాబు, కొల్లాటి శ్రీనివాస్, కొల్లాటి ధనమూర్తి, పడవల సుబ్రహ్మణ్యం, బర్రి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటానని భరోసా



కరుగోరుమిల్లిలో విజయకుమార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: సీనియర్ జర్నలిస్టు అడబాల యజ్ఞ విజయకుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్యంతో సోమవారం భీమవరం ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దర కుమార్తెలు ఉన్న బుధవారం ఉదయం విజయకుమార్ మృతదేహాన్ని భీమవరం నుంచి కరుగోరుమిల్లిలోని నివాసానికి తీసుకురావడంతో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో ఏఎంసీ చైర్ పర్సన్ చిల్లే లావణ్య, ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్‌కుమార్, ముత్యాల నాగేశ్వరరావు, మొల్లేటి రామకృష్ణ ఉన్నారు.

వైభవంగా శ్రీరామ అక్షింతల పంపిణీ

యలమంచిలి: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ ప్రాణప్రతిష్ట అక్షింతల పంపిణీ గ్రామాలలో ఉత్సాహంగా సాగుతుంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటు విజయ మహామంత్రం పఠిస్తూ గడప గడపకు వెళ్లి అక్షింతలతో పాటు, అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ఫోటో, ఆహ్వాన పత్రం పంపిణీ చేస్తున్నారు. అడవిపాలెం పంచాయతీ గగ్గిపర్రులో బుధవారం జరిగిన అక్షింతల పంపిణీలో స్థానిక రామాలయ అర్చకులు ఏడిద నరసింహాచార్యులు–కృష్ణవేణి, కాపిశెట్టి సోంబాబు–జ్యోతి దంపతులతోపాటు బోణం భాస్కరరావు, జొన్నల జయలక్ష్మి, గుణ్ణం జగదీశ్వరి పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



వెలివెలలో నూతన భవనాలను ప్రారంభిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

పాలకొల్లు అర్బన్: ప్రజలకు సత్వర పాలన అందించడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం వెలివెలలో రూ.78 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను బుధవారం గుడాల గోపి ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు పారదర్శకంగా అందించాలని సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి విజయం సాధించారన్నారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థను మిగిలిన రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సిద్ధంగా ఉన్నారని గోపి స్పష్టం చేశారు. గ్రామంలో సచివాలయ భవనాలకు స్థలాలు ఉచితంగా అందించిన దాతలను గుడాల గోపి ప్రత్యేకంగా అభినందించారు. సర్పంచ్ కెల్లా సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ఉప సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి మద్దా చంద్రకళ, గ్రామ పార్టీ నాయకులు గూడూరి వెంకట నరసింహరావు, గుమ్మాపు సూర్యవరప్రసాద్, మన్నె కోటేశ్వరరావు, బొక్కా సురేష్, కొప్పినీడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కి నివాళి

ఈ నెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహం ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సామాజిక సంతకాల సేకరణలో గుడాల గోపి సంతకం చేశారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్



తూర్పుపాలెంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఒక కులానికో, మతానికో చెందిన వ్యక్తి కాదని భరత జాతి ముద్దుబిడ్డ, ప్రపంచ మేధావి అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు కొనియాడారు. బుధవారం తూర్పుపాలెంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహ స్మృతి వన ఆవిష్కరణ ఈ నెల 19న ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరూ భారీగా తరలి వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు డాక్టర్ అంబేడ్కర్ నిర్మించిన రాజ్యాంగం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరి సుభాషిణి, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్‌లు మట్టా కుమారి, బుర్రా రవికుమార్, ఎం.ధనలక్ష్మి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టరు పోతుమూడి రామచంద్రరావు, మండల కన్వీనర్లు పిల్లి నాగన్న, సాకా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు

పెనుగొండ/పెనుమంట్ర/పోడూరు: పెనుగొండ పెద్దింట్లమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఎంపిక కాబడిన కట్టా నరేంద్ర మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ట్రస్ట్ బోర్డుకు ప్రతిపాదించిన సభ్యులు, చైర్మన్ తూర్పుపాలెంలోని కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాభివృద్ధికి పాటుపడాలని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, ఇళ్ల మాదవ్, ఇళ్ల సత్యనారాయణ, ఆసు విఘ్నేష్, బాలం పెద్దిరాజు పాల్గొన్నారు. అలాగే కొడమంచిలి చినపేట పరిశుద్ధ పేతరు మార్కు లూథరన్ దేవాలయం సంఘ పెద్దలు ఆధ్వర్యంలో బుధవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును ఘనంగా సత్కరించారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం కేటాయిస్తామని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాతరాజు అన్నారు. బుధవారం నెగ్గిపూడి గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ఇండ్ల స్థల పట్టాలను అందజేసారు. కార్యక్రమంలో నెగ్గిపూడి సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు అల్లంసాయిరెడ్డి పాల్గొన్నారు. అలాగే తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో బుధవారం శ్రీరంగనాథరాజు వివిధ సంఘాల నాయకులు వేరువేరుగా కలిశారు. పోడూరు మండల విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు వివరించారు. సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ చేకూరి సూరిబాబు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు ఉన్నారు.

నరసాపురం పీఏసీఎస్‌లో అభివృద్ధి వెల్లువ



ఎంపీసీసీ రుణాల చెక్కులు అందిస్తున్న సంఘ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్

నరసాపురం: నరసాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రైతులకు పెద్ద ఎత్తున రుణాలు మాంజూరయ్యాయి. సంఘానికి సంబంధించి ఎంపీసీసీ రుణాలు రూ.3 కోట్లు మంజూరైంది. దీంతో 20 మంది రైతులను ఎంపీసీసీ రుణాల లబ్ధిదారులుగా గుర్తించారు. ఒక్కో రైతుకు రూ.10లక్షలు రుణం మంజూరు చేశారు. మొదటి విడతగా ముగ్గురు రైతులు ఏడిద మహికుమారి, బళ్ల సోమశేఖర్, ఆకుల వెంకటసత్యనారాయణలకు బుధవారం సంఘ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్ చెక్కులు అందించారు. అలాగే పాల వెల్లువ కార్యక్రమంలో 57 మందికి పశువుల కొనుగోలుకు రూ.17.67 లక్షలు అందించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో సొసైటీల ద్వారా రైతులు ఎలాంటి ప్రయోజనాలు ఉండేవి కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొసైటీలను బలోపేతం చేయడంతో రైతులకు లబ్ధి చేకూరే విధంగా అనేక పథకాల ద్వారా మేలు చేస్తున్నామని చెప్పారు. ఎంపీసీసీ రుణాల పరిమితిని భారీగా పెంచి ఇస్తున్నామన్నారు. మరో 10 మందికి త్వరలో రుణాలు అందిస్తామన్నారు. పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున రుణాలు అందిస్తున్నామన్నారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు వైకేఎస్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సొసైటీల ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

20న ఆక్వా రైతు సంఘం ర్యాలీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆక్వా రైతు సంఘం నాయకులు

పాలకొల్లు సెంట్రల్: ప్రభుత్వ సమక్షంలో ఆక్వా రైతులకు అనుకూలంగా నడుచుకుంటామని చెప్పిన ప్రాసెసింగ్ యూనిట్లు, ఫీడ్ ప్లాంట్లు యాజమాన్యాలు వాటిని అమలు చేయడంలో రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జై భారత్ క్షీరరామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభగవాన్ రాజు అన్నారు. బుధవారం స్థానిక ఆక్వా రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీ భగవాన్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులతో, ప్లాంట్‌ల యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసి ఆక్వా రైతుల సమస్యలు గురించి వివరించగా రైతులకు అనుకూలంగా యాజమాన్యం హామీలిచ్చారన్నారు. కానీ ప్లాంట్‌ల యజమానులు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇష్టారాజ్యంగా మేతల ధరలు పెంచడం, రొయ్య ధరలు తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌పై సబ్సిడీలు ఇస్తున్నారని ఆ సబ్సిడీలు ఆక్వా రైతులందరికీ అందేలా చూడాలని కోరారు. సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 20న పూలపల్లి బైపాస్ రోడ్డు నుంచి 2కే ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్.సత్యనారాయణ రాజు, మేడిది జాన్‌రాజు, కోడి విజయభాస్కర్, ఫణీంద్రుడు, దాట్ల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.